క్లుప్తంగా

పొగాకు అమ్మకాలు

ఒంగోలు రూరల్: రూరల్ లోని వేలం కేంద్రం–2లో పొగాకు 756 బేళ్ల కొనుగోళ్లు జరిగాయి. వేలం కేంద్రానికి మంగళవారం 815 బేళ్లు రాగా.. 16 నోబిడ్ బేళ్లు అయ్యాయి. గరిష్ట ధర రూ.200, కనిష్ట ధర రూ.167, సరాసరి ధర రూ.190.14 గా నమోదైనట్లు వేలం నిర్వహణ అధికారి రామకృష్ణ తెలిపారు.

ఉపాధి కూలీ పెంపు


ఉపాధి హామీ పనులు పరిశీలిస్తున్న ఏపీడీ వెంకటస్వామి

మద్దిపాడు: జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు 15 రూపాయలు పెంచినట్లు ఒంగోలు క్లస్టర్ ఏపీడీ వెంకటస్వామి తెలిపారు. మంగళవారం సీతారాంపురం, దొడ్డవరప్పాడు, పెదకొత్తపల్లి, నేలటూరులో పనులను పరిశీలించారు. కూలీలకు ఇస్తున్న 257 రూపాయలకు అదనంగా 15 రూపాయలు పెంచినట్లు తెలిపారు. రోజ్‌గార్ దివస్ గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని ఆదేశించారు. ఏపీఓ ధనంజయ్ వర్మ, టీఏలు ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు విద్యార్థుల ఎంపిక

జే.పంగులూరు: విద్యోన్నతి ఫౌండేషన్ ద్వారా స్కాలర్ షిప్‌ల కోసం పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలో 15 మందిని ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఫిబ్రవరి 5వ తేదీన పంగులూరు, అద్దంకి, ఇంకొల్లు మండలాల్లో పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. వీరిలో ప్రతిభ కనబరిచిన మండలానికి ఐదుగురు చొప్పున ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.

వేసవిలో జాగ్రత్తలు అవసరం

జే.పంగులూరు: వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యులు మల్లికార్జునరావు, శివ చెన్నయ్య అన్నారు. మండల పరిధిలోని చందలూరు, టీ కొప్పెరపాడు గ్రామాల్లో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఆధ్వర్యంలో వేసవి జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వేసవి కాలంలో తీసువాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలు, వాటి నివారణ చర్యలను గురించి తెలిపారు. కార్యక్రమంలో ఏయన్ఎం జానకి, లలిత పాల్గొన్నారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు

చినగంజాం: మున్నంవారిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో హిగంగా పలువురు చిన్నారులకు చినగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాయిశ్రీ చరణ్ మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. చిన్నారుల్లో జలుబు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలను పరీక్షించడంతో పాటు చర్మ, కంటి సంబంధిత వ్యాధులు గురించి ఆయన పరీక్షలు జరిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్ల మోపు పద్మావతి, ఉపసర్పంచ్ బేతాళ మునిరత్నం, ఎస్ జయసింహారెడ్డి, మురళి, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

నైపుణ్యాలు పెంచుకుంటే భవిష్యత్

ఒంగోలు టౌన్: నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా యువతరం భవిష్యత్తును మెరుగ్గా తీర్చిదిద్దుకోవాలని జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఆర్.లోకనాథం అన్నారు. మంగళవారం ఒంగోలులోని ఐటీఐ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్ కెరీర్ కౌన్సెలింగ్‌పై జరిగిన అవగాహన సదస్సులో సూచనలు చేశారు. జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి టి.భరద్వాజ్, హెచ్‌ఓడీ సంపత్, స్టెప్, జిల్లా యువజన సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని


అలంకరణలో ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం. ఉత్తరాయణం చైత్ర మాసం మూల నక్షత్రం షష్టి తిథి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర మంగళవారం తెలిపారు. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పథకాలు


పేర్నమిట్టలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, చెంచి రెడ్డి తదితరులు

చీమకుర్తి (మద్దిపాడు): డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయాల సాధనకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పథకాలు కొనసాగుతున్నాయని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. మంగళవారం పేర్నమిట్ట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ అనంతరం ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ముందుగా జ్యోతిబాపూలే 196వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ స్మృతివనం కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. భవనాలు నిర్మించేందుకు సహరిస్తానని, తక్షణ సహాయంగా 50 వేలరూపాయల విరాళాన్ని ప్రకటించారు. సంతనూతలపాడు మండల పార్టీ అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి మాట్లాడుతూ స్మృతివనం పనుల్లో తనవంతు చేయూత అందిస్తానన్నారు. సభాకార్యక్రమానికి డాక్టర్ నూకతోటి రవికుమార్ అధ్యక్షత వహించగా ఒంగోలు కార్పొరేషన్ కార్పొరేటర్లు తేళ్ల చంద్రశేఖర్, నూకతోటి మస్తానమ్మ, రాష్ట్ర కార్పొరేషన్ సభ్యులు నర్రా సురేష్‌బాబు, విజయకుమార్, ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తినేని శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీ వివరం గోవిందయ్య, మహిళా న్యాయవాది తుళ్లూరు చంద్రకళ, కంకనాల శ్రీనివాసరావు ప్రసంగించారు.

జ్యోతి బా పూలేకు ఘన నివాళులు

చీమకుర్తి పట్టణంలో పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న జోతిబా పూలే విగ్రహానికి కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి దుడ్డు వెంకటరావు ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వర్ణవ్యవస్థకు వ్యతిరేకంగా, మనువాదానికి వ్యతిరేకంగా పోరాడి పీడిత ప్రజల హక్కులను సాధించిన పూలే మహనీయుడని పేర్కొన్నారు. 18వ శతాబ్దంలోనే పోరాడి చదువు అందరి హక్కు అని నినదించిన సావిత్రిబాయిపూలేను తీర్చిదిద్దారన్నారు. పూలే జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తుల మల్లికార్జున్, పిన్నక శ్రీనివాస్, బక్క డేవిడ్‌రాజు, కేఎన్‌పీఎస్ కార్యవర్గ సభ్యులు పోతురాజు, తిరుపతిరావు, శ్రీనివాసరావు, నరసింహారావు, వేమా బ్రహ్మయ్య, యలమంద పాల్గొన్నారు.

జ్యోతిబా పూలే ఆశయాలు స్ఫూర్తిదాయకం


చీమకుర్తిలో జ్యోతీబా పూలేకు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి

చీమకుర్తి (మద్దిపాడు): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే యువతకు స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్యే శివ ప్రసాద్‌రెడ్డి అన్నారు. పూలే జయంతి సందర్భంగా చీమకుర్తి పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, వైఎస్సార్ సీపీ సీపీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, మండల రూరల్ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు సర్పంచ్‌లు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

యాదవ జేఏసీ ఆధ్వర్యంలో..

ఒంగోలు టౌన్: యాదవ జేఏసీ ఆధ్యవర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిరుమామిళ్ల గోపి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియం శ్రీనివాసులు ప్రసంగించారు. విద్య ద్వారా బడుగులు అభివృద్ధి సాధ్యమౌతుందని నిరూపించిన యోధుడు పూలే అని ఆయన కొనియాడారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనంద్ మాదిగ, దూల అప్పారావు, ఆవుల మహేష్, పిన్నిక శ్రీనివాస్, బ్రహ్మయ్య, గోపి యాదవ్ నివాళి అర్పించారు.

బాలినేని పర్యటన జయప్రదం చేయండి


మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను అంటిస్తున్న బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి


జిమ్‌ను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి

చీమకుర్తి (మద్దిపాడు): వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి ఈనెల 14వ తేదీ చీమకుర్తిలో చేపట్టిన పర్యటన జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మంగళవారం చీమకుర్తిలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చర్చించారు. ఏప్రిల్ 14 అంబేడ్కర్ జయంతి సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ప్రారంభోత్సవం, వ్యాయామశాల ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రికి బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి పేరుతో నిర్మాణం చేసిన ఆర్చి ప్రారంభోత్సవం.. కార్యక్రమాలను బాలినేని చేతుల మీదుగా ప్రారంభిస్తారని తెలిపారు.

జన నీరాజనం

బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో చీమకుర్తి పట్టణంలో మానమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ఇంటింటికీ తిరిగి అంటించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి


మట్టి నమూనా శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి


పొలంలో మట్టి నమూన పరీక్షలు కోసం మట్టిని తవ్వుతున్న దృశ్యం

అల్లూరు (కొత్తపట్నం): అధిక దిగుబడులు వచ్చి రైతులు బాగుపడాలంటే భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయాలని ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి అన్నారు. మట్టి పరీక్షలు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక ఆర్‌బీకే–1లో మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా చేయటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. జిల్లా అగ్రికల్చర్ అధికారి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రసాయన ఎరువులు తగ్గించుకోవడానికే మట్టి నమూన పరీక్షలు చేయాలని ఆదేశించారు. మట్టి నమూన పరీక్షలు చేస్తే క్వాలిటీ ధాన్యం, అధిక దిగుబడులు వస్తాయన్నారు. వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేయటానికి కలెక్టర్ దినేష్ కుమార్ సూచనలు, సలహాలు ఇచ్చారన్నారు. ఈ కమిటీ ఫీల్డ్ లెవల్‌లో రైతులపై పనిచేసి మంచి ఫలితాలు ఇస్తారని చెప్పారు. ఏడీఏ బి.రమేష్ బాబు, ఏడీఏ ఇఫ్రాయమ్, జిల్లాలో ఏడీఏలో 738 మంది ఏవో, మండలానికి ఒకరు చొప్పున వీఏఏలు, వీహెచ్‌ఏలు హాజరయ్యారు.

జగ్జీవన్ రాం విగ్రహానికి శంకుస్థాపన


ఆలూరులో గ్రావెల్ రోడ్లుకు భూమి పూజ చేస్తున్న ప్రణీత్‌రెడ్డి, ఎంపీపీ అంజిరెడ్డి, మాధవి

ఆలూరు (కొత్తపట్నం): ఆలూరు పడమర ఎస్సీ కాలనీలో సర్పంచ్ పూనూరి మాధవి, శైలేష్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి మంగళవారం భూమి పూజ చేశారు. ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత, ఈఓఆర్డీ ఏ.బాలచెన్నయ్య, పూనూరు మాధవి, శైలేష్, ఉపసర్పంచ్ సుధాకర్‌రెడ్డి, కాలనీ వాసులు టెంకాయలు కొట్టి పూజలు చేశారు. బాబూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ దళితులకు అండగా ఉంటూ, స్వాతంత్ర్య సమర యోధుడుగా పేరు తెచ్చుకున్న బాబు జగ్జీవన్ రామ్‌ను కొనియాడారు. ఉపసర్పంచ్ చాగంటి సుధాకర్‌రెడ్డి, గాదె శ్రీనివాసరెడ్డి, కె.పురుషోతం, ఆరుముళ్ల రాఘవరెడ్డి, పి.నాగేశ్వరరావు, పాలేటి రమణ తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ రోడ్లకు భూమి పూజ

ఆలూరు (కొత్తపట్నం): ఎస్సీ కాలనీల్లో మూడు గ్రావెల్ రోడ్లుకు యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి, ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, సర్పంచ్ పూనూరు మాధవి, గ్రామ పెద్దలు మంగళవారం పూజ చేశారు.


ఆలూరు ఎస్సీ కాలనీలో భూమి చేస్తున్న ప్రణీత్ రెడ్డి, అంజిరెడ్డి, మాధవి

రూ.3 లక్షలతో నిర్మాణం చేపట్టిన బాత్‌రూంలను ఎంపీపీ, ఎంపీడీవో ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రానికి మరమ్మతులు పూర్తి చేసి ప్రారంభించారు. తూర్పు, పడమల ఎస్సీ కాలనీలకు రూ.10 లక్షలు గ్రావెల్ రోడ్లుకు మంజూరు చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో నాలుగు రోడ్లు వేయాలని కోరారు. శైలేష్, రాజుగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ చాగంటి సుధాకర్‌రెడ్డి, గాదె శ్రీనివాసరెడ్డి, కె.పురుషోత్తం, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ రమాదేవి, ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీహరికోటను సందర్శించిన సాయిబాబా విద్యార్థులు


శ్రీహరికోట వద్ద సాయిబాబా సెంట్రల్ స్కూల్ విద్యార్థులు

ఒంగోలు: స్థానిక సాయిబాబా సెంట్రల్ స్కూల్ విద్యార్థులు శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని సందర్శించారు. బుధవారం సతీష్‌థావన్ స్పేస్ సెంటర్ సందర్శన అనంతరం విద్యార్థులు అపూర్వ అనుభూతికి లోనయ్యారు. సందర్శన అనంతరం తిరిగి తమ పాఠశాలకు చేరుకున్న అనంతరం వారు తమ అనుభవాలను మీడియాకు వివరించారు. రాకెట్ ప్రయోగ వేదిక నిర్వహణ నిపుణులు శ్రీనివాసులు, గైడ్ శ్రీమూర్తిలు విద్యార్థులకు రాకెట్ ప్రయోగానికి సంబంధించిన వివిధ దశలను, రాకెట్ ప్రయోగంల ఎదురయ్యే సవాళ్లు, ద్రవ, ఘన ఇంధనాల వినియోగానికి సంబంధించిన సాంకేతికాంశాలను, ఉపగ్రహ ప్రయోగాల ద్వారా టెలీకమ్యూనికేషన్స్, ప్రకృతి విపత్తుల సమాచారా, సహజ వనరుల లభ్యత మరియు నిర్వహణ, ధ్వని, రాడార్, నేవిగేషన్ రాడార్‌ల పనితీరు, పీఎస్ఎల్‌ఈ, జీఎస్ఎల్‌వి ఉపగ్రహాల మధ్య తేడాలు తదితర అంశాల గురించి విద్యార్థులకు ఆసక్తి కలిగించే విధంగా వివరించారు. ఈ విజ్ఞాన యాత్ర విద్యార్థుల అభిలాషను , శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల అవగాహన పెంపొందించిందని పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సాయినాథుని శృతి తెలిపారు. కరస్పాండెంట్ జీవీ భాస్కర్, ప్రిన్సిపాల్ ఎం.మహేష్ ఉన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో 20 శాతం సీట్లు కేటాయించాలి

మద్దిపాడు: ప్రైవేటు పాఠశాలల్లో 20 శాతం ఫ్రీ సీట్లు ఇవ్వాలని మద్దిపాడు విద్యాశాఖాధికారి ఎంవీఆర్ ఆంజనేయులు తెలిపారు. మండలంలోని ప్రైవేటు పాఠశాలలు కచ్చితంగా 20 శాతం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇవ్వాలిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ మైనారిటీ, ఈబీసీకి చెందిన వర్గాల వారి పిల్లలకు ఒకటో తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ 13వ తేదీ లోపు పూర్తి చేసుకోవాలని చెప్పారు.

3,4,5 తరగతులకు సామర్థ్య పరీక్ష

మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని 3,4,5 తరగతుల విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ తెలిపారు. తెలుగు ఇంగ్లీష్ లెక్కలు పాఠ్యాంశాలలో పరీక్షలు నిర్వహించడానికి మండల విద్యావనరుల కేంద్రం నుంచి ఐదు టీములను ఏర్పాటు చేసి ఈనెల బుధవారం, సోమవారం రోజున పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

నిబంధనలకు వ్యతిరేకంగా తరగతులు

మద్దిపాడు: మండలంలోని ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలేశాయి. ప్రభుత్వం వేసవి ఎండల దృష్ట్యా ఈనెల 3 నుంచి ప్రభుత్వం ఒంటి పూట బడులు నిర్వహించాలని విద్యాశాఖ ద్వారా ఆదేశాలు జారీ చేయగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నాయి. కానీ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం మాత్రం పాఠశాలలు నడుపుతున్నాయి.

విద్యార్థినికి ఆర్థిక సాయం

ఒంగోలు అర్బన్: ఇంటర్ చదువుతున్న విద్యార్థిని బిల్లా శిరీషకు కోచింగ్ ఫీజ్ కోసం రూ.25వేలు ఆర్థిక సహాయం సూర్యశ్రీ ట్రస్టు సభ్యులు అందించారు. మంగళవారం ట్రస్టు వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండవ ఉబ్బారావు, షేక్ సర్దార్‌భాష, తొట్టెంపూడి కృపరావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో ఉత్తమ సేవలు


ఫ్యామిలీ డాక్టర్ టీం

ఒంగోలు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో కూడిన లక్ష్యంగా పనిచేస్తుందని మండల మెడికల్ ఆఫీసర్ డా. ఎస్. వాణి అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా రూరల్ మండలంలోని యరజర్లలో 104 వాహనం ద్వారా వైద్య సేవలను అందించారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మెడికల్ ఆఫీసర్, ల్యాబ్ టెక్నీషయన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఏఎన్ఎంలతో కూడిన మెడికల్ బృందం వారి వద్ద నమోదైన సమాచారాన్ని బట్టి దీర్ఘకాలిక, స్వల్పకాలిక జబ్బులతో బాధపడుతున్న వారిక వైద్య సేవలు అందించారు. బి.పి, షుగర్ అంగన్‌వాడీ కార్యకర్తల సమాచారం మేరకు గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు అత్యవసర పరిస్థితుల్లో ఉపశమనానికి తీసుకోవల్సిన ప్రాథమిక చికిత్స పొందేందుకు మెడికల్ ఆఫీసర్ నెంబరుకు కాల్ చేసి సమాచారం పొందవచ్చని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మంగళవారం నుంచి ఉష్ణోగ్రతల్లో పెంపుదల కనిపిస్తోందని సోమవారం 34గా నమోదయిన ఉష్ణోగ్రత 37గా మంగళవారం నమోదైందన్నారు. ఎండదెబ్బ తగులకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వృద్ధులు, చిన్నారులు ఉదయం 11 గంటల తరువాత ఎట్టి పరిస్థితుల్లో బయటకు వెళ్లవద్దని ఎండ ప్రాంతాల్లో విధులు నిర్వర్తించేవారు తరచూ మంచి నీరు తాగాలని ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్‌లు దగ్గర ఉంచుకోవాలన్నారు. దాహం తీవ్రంగా వేస్తుంటే పంచదార, ఉప్పు కలిపిన నీరు తాగాలని వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే నుదిటిపై నీటిలో తడిపిన వస్త్రాన్ని కప్పాలని చెప్పారు. శరీరం తడి గుడ్డతో తరచూ తుడవడం వలన శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వస్తుందని తెలిపారు. వ్యవసాయ కార్మికులు, ఇటుక బట్టీ కార్మికులు, ఉపాధిహామీ పనివారు చల్లని నీరు పని వద్ద ఏర్పాటు చేయాలని వడదెబ్బ లక్షణాలు కన్పించిన వెంటనే సమీప ఏఎన్ఎంను కలిసి ప్రథమ చికిత్స పొందాలని సూచించారు. సర్పంచ్ రాములమ్మ, కార్యదర్శి రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు తమ్మిశెట్టి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ జాజుల శ్రీను, ఉప సర్పంచ్ హరి పాల్గొన్నారు.


యరజర్ల లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో వైద్య సేవలు అందిస్తున్న డా. ఎస్. వాణి

అవినీతికి తావు లేకుండా పరిపాలన


ఆలూరులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రణీత్ రెడ్డి

ఆలూరు (కొత్తపట్నం): అవినీతికి తావు లేకుండా పరిపాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి అన్నారు. ఆలూరులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి మంగళవారం ప్రణీత్‌రెడ్డి ప్రారంభించారు. కూచిపూడి శంకరయ్య, పాదర్తి మానస, కూచిపూడి శ్రీరాములు గృహాలకు వెళ్లి సంక్షేమ పథకాలు మీకు ఏమి వచ్చాయి, ఇంకా ఏమి కావాలి, టీడీపీ ప్రభుత్వం బాగుందా, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం బాగుందా వారిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, సర్పంచ్ పూనూరు మాధవి, శైలేష్, ఉపసర్పంచ్ చాగంటి సుధాకర్‌రెడ్డి, రాజు గోపాల్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.